www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి
EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:80 TUESDAY , AUGUST 04, 2026 PAGES:8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 80 మంగళవారం 04 ఆగస్టు 2026 పేజీలు :8 వెల: 4/-



# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి



హంస కలం వార్త : నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ మిగతా2లో

# ఆరు నెలల యుద్ధానికి ముగింపు

**ఇరాన్‌పై భారీ సైనిక దాడిని విరమించుకున్న ట్రంప్**
**నేటి నుంచి కొత్తగా చర్చలు ప్రారంభమవుతాయని ప్రకటన**
**హర్మూజ్ జలసంధి, అణు నిరాయుధీకరణపై ప్రధానంగా చర్చలు**
**ట్రంప్ ప్రకటనతో పడిపోయిన అంతర్జాతీయ చమురు ధరలు**



హంస కలం వార్త : ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకు ంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమి ంచుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రక టించారు. దీనికి బదులుగా సోమవారం మిగతా2లో

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్లంప్‌కు మేం కారణం కాదు

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మందగమనానికి హైడ్రా కారణం కాదన్న రంగనాథ్
నగరంలో మూడు మూడున్నర లక్షల ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయని వెల్లడి
గతంలో ఇక్కడ జంగిల్ రాజ్ నడిచిందని, దాన్ని మారుస్తున్నామని వ్యాఖ్య
ఆస్తి కొనే ముందు పెళ్లి సంబంధంలా విచారణ చేయాలని సూచన
రూ.1.5 లక్షల కోట్ల విలువైన 3,350 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరణ
'జంగిల్ రాజ్'ను అంతం చేసి నాగరిక సమాజం నిర్మిస్తున్నామన్న రంగనాథ్

2





# "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా"

**సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు**

- నిరుద్యోగుల అంశంలోకాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు కావడం లేదని ఆరోపణ
- పోలీసు నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
- రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రశ్నలు

హంస కలం వార్త : తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ ంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యో గాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడు తూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ మిగతా2లో

## నిజామాబాద్ ఆరోగ్య సేవలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



హంస కలం వార్త : జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు,రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర మిగతా2లో



## జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్**
**అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి**
**జోగినులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని వెల్లడి**

హంస కలం వార్త :లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షే మ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీమిగతా2లో

# ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం



హంస కలం వార్త :లాల్‌దర్వాజా PKOC-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు మిగతా2లో



## ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం

2

హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి బీసీ విద్యార్థి సంఘం పిలుపు



2

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం

# అనాథ,చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

## నియామకాల జాప్యంతో మహిళా--శిశు సంక్షేమ శాఖ కుదేలు..







- కాలం ముగిసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులతో కొరవడిన పిల్లల సంరక్షణ
- బ్యాన్ ఆర్డర్స్ పేరుతో కొన్ని జిల్లాల్లో అనుమతులు, కొన్ని జిల్లాల్లో నియామకాల నిలిపివేత
- సిబ్బంది కొరతతో అనాథ, నిరాశ్రయ చిన్నారులకు ఆలస్యమవుతున్న సంరక్షణ సేవలు

హంస కలం వార్త : రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో నెలకొన్న ఖాళీలు, పెండింగ్‌లో ఉన్న నియామకాల కారణంగా పిల్లల సంరక్షణ సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అనాథలు, నిరాశ్రయు లు, వేధింపులకు గురైన చిన్నారులకు అవసరమైన సేవలు అందించాల్సిన కీలక వ్యవస్థలు సిబ్బంది కొరతతో సరిగా పనిచేయలేని మిగతా2లో

# అనాథ,చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో నెలకొన్న ఖాళీలు, పెండింగ్‌లో ఉన్న నియామకాల కారణంగా పిల్లల సంరక్షణ సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అనాథలు, నిరాశ్రయులు, వేధింపులకు గురైన చిన్నారులకు అవసరమైన సేవలు అందించాల్సిన కీలక వ్యవస్థలు సిబ్బంది కొరతతో సరిగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో చిన్నారుల సంక్షేమంపై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు (CWCs), జువెనైల్ జస్టిస్ బోర్డులు (JJBs), మిషన్ వాత్సల్య (Mission Vatsalya) కింద భర్తీ చేయాల్సిన పలు పోస్టులు చాలా కాలంగా ఖాళీగానే ఉన్నాయి. ఇప్పటికే పదవీకాలం ముగిసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీల స్థానంలో కొత్త కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. దీంతో చిన్నారులకు సంబంధించిన అనేక కేసుల విచారణ, నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని సమాచారం. మిషన్ వాత్సల్య పథకం కింద అవసరమైన నియామ కాలకు ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చినప్పటికీ, నియామక ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "బ్యాన్ ఆర్డర్స్" పేరుతో నియామకాలను నిలిపివేస్తున్నారని, దీనివల్ల జిల్లాల్లో అవసరమైన సిబ్బంది అందుబాటులో లేక సేవలు మందగిస్తున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే కొన్ని జిల్లాల్లో మాత్రం ప్రత్యేక అనుమతులతో లేదా స్థానిక స్థాయిలో నియామకాలు జరిగినట్లు ప్రచారం ఉండగా, మరికొన్ని జిల్లాల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం సమాన అవకాశాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. దీంతో శాఖ పనితీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమయానికి నియామకాలు చేపట్టకపోవడంతో అనాథలు, సంరక్షణ అవసరమైన చిన్నారులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాలలపై దాడులు వంటి సున్నితమైన కేసుల పరిష్కారంలో ఆలస్యం ఏర్పడుతోంది. పిల్లల రక్షణ, పునరావాసం, న్యాయపరమైన సంరక్షణ వంటి అంశాలు ప్రభావితమవుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అత్యవసరంగా ఖాళీలను భర్తీ చేసి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, మిషన్ వాత్సల్య సిబ్బంది నియామకాలను పారదర్శకంగా పూర్తి చేయాలని బాలల హక్కుల కోసం పనిచేస్తున్న సంస్థలు, సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేదంటే వేలాది మంది అనాథ, నిరాశ్రయ చిన్నారుల భవిష్యత్తు మరింత అనిశ్చితిలో పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## ఆరు నెలల యుద్ధానికి ముగింపు

ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమించుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనికి బదులుగా సోమవారం (ఆగస్టు 3) నుంచి ఇరాన్‌తో కొత్తగా చర్చలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ చర్చల్లో ప్రధానంగా హార్మూజ్ జలసంధి వివాదం, ఇరాన్ అణు నిరాయుధీకరణ అంశాలపై దృష్టి సారిస్తామని ఆదివారం ట్రంప్ విలేకరులకు చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ట్రంప్ తాజా ప్రకటనతో సోమవారం ఆసియా మార్కెట్లు ప్రారంభమైన వెంటనే చమురు ధరలు తగ్గాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ ధర 4.7 శాతం తగ్గి 80.72 డాలర్లకు పడిపోయింది. గత నెలలో దాడులు తిరిగి ప్రారంభమవడంతో యుద్ధం మళ్లీ తీవ్రమవుతుందనే ఆందోళనలు పెరిగాయి. ఇరాన్‌పై 'చాలా కఠినంగా' దాడి చేస్తామని, ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అయితే, శనివారం ఆయన వెనక్కి తగ్గి, ఒప్పందానికి కావాల్సిన 'పరిమితులు' ఉన్నాయని పేర్కొన్నారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి మిత్రదేశాలతో పాటు, ఇరాన్ కూడా దాడిని నిలిపివేయాలని తనను కోరిందని ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్‌ను తాము అలాంటిదేమీ కోరలేదని ఇరాన్ మీడియా ఖండించింది. ఇదిలా ఉండగా, జూన్‌లో కుదిరిన అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిషన్ ప్రతినిధి హసన్ ఘష్ఘవి తెలిపారు. "శత్రువు సంతకం చేసిన దానికి కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి తీసుకురావాలి" అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, చర్చల ప్రకటన వచ్చినప్పటికీ, ఉద్రిక్తతలు ఇంకా చల్లారలేదు. ఆదివారం ఒమన్ తీరంలో ఒక ట్యాంకర్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ నివేదించింది. సిబ్బంది, నౌక సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్లంప్‌కు మేం కారణం కాదు

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న మందగమనానికి, ఆక్రమణలపై తాము తీసుకుంటున్న కఠిన చర్యలకు సంబంధం లేదని హైడ్రా కమిషనర్, ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. మార్కెట్‌లో నెలకొన్న వ్యవస్థాగత లోపాలు, భారీగా పేరుకుపోయిన అమ్ముడుపోని ఇళ్ల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన విశ్లేషించారు. ఆస్తులు కొనుగోలు చేసేటప్పుడు, తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టే ముందు "కూతురికి పెళ్లి సంబంధం చూసినంత" శ్రద్ధ వహించాలని కొనుగోలుదారులకు ఆయన సూచించారు.

**అమ్ముడుపోని ఫ్లాట్ల సంక్షోభం**

హైడ్రా కార్యకలాపాలు లేని ఢిల్లీ, విజయవాడ, కరీంనగర్ వంటి నగరాల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం మందగించిందని రంగనాథ్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ప్రస్తుత స్తబ్ధతకు అంతర్జాతీయ, ఆర్థిక కారణాలే ప్రధానమని అన్నారు. "నగరంలో ప్రస్తుతం దాదాపు 3 నుంచి 3.5 లక్షల వరకు ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఉద్యోగాల్లో వస్తున్న మార్పులు, అధిక వడ్డీ రేట్ల వల్ల డిమాండ్ పడిపోయింది. చదరపు అడుగుకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు ఉన్న ధరలు సగటు పౌరుడికి అందుబాటులో లేవు" అని ఆయన వివరించారు. ఈ అధిక ధరల వల్ల మధ్యతరగతి కుటుంబాలు 1,200 చదరపు అడుగుల ఫ్లాట్ కోసం రూ.2 కోట్ల వరకు చెల్లించి, 20 ఏళ్ల పాటు ఈఎంఐ ఉచ్చులో చిక్కుకుంటున్నాయని, మార్కెట్‌లో ఈ దిద్దుబాటు ఎప్పటినుంచో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**'జంగిల్ రాజ్'కు ముగింపు, మార్కెట్ పునర్నిర్వచనం**

తమ చర్యల వల్ల రియల్ ఎస్టేట్ పరిశ్రమ నాశనమవుతోందన్న వాదనను రంగనాథ్ తోసిపుచ్చారు. తాము పరిశ్రమను నాశనం చేయడం లేదని, చట్ట వ్యతిరేక పద్ధతులు, భూకబ్జాలను ఏరివేసి "రియల్ ఎస్టేట్‌ను పునర్నిర్వచిస్తున్నామని" స్పష్టం చేశారు. గతంలో పరిస్థితి ఒక 'జంగిల్ రాజ్'లా ఉండేదని, తమ ప్లాట్ కబ్జాకు గురైందా లేదా దానిపై ఎవరైనా నిర్మాణం చేపట్టారా అని చూసుకోవడానికి ప్రతి రెండు నెలలకోసారి యజమానులు వెళ్లాల్సి వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు దాదాపు రూ.1.5 లక్షల కోట్ల విలువైన 3,350 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, ఈ ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇలాంటి భూములను పేద, మధ్యతరగతి ప్రజల కోసం గృహ నిర్మాణానికి కేటాయించ వచ్చని వెల్లడించారు. కేవలం బిల్డర్ మార్కెటింగ్ బ్రోచర్లు లేదా వారు ఇచ్చే 'లీగల్ వెట్టింగ్' పత్రాలను గుడ్డిగా నమ్మవద్దని కొనుగోలుదారులను రంగనాథ్ హెచ్చరించారు. "కూతురికి పెళ్లి చేసేటప్పుడు అబ్బాయి గుణం, నేపథ్యం గురించి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆరా తీస్తారు. మరి కోట్లాది రూపాయలు వెచ్చించి ఆస్తి కొనేటప్పుడు మనం ఎందుకు ఆ పని చేయం?" అని ఆయన ప్రశ్నించారు. వివాదాస్పద భూములకు సైతం న్యాయవాదులు 'క్లియర్' రిపోర్టులు ఇస్తున్నారని, అందుకే కొనుగోలుదారులు క్షేత్రస్థాయిలో స్వయంగా విచారణ చేసుకోవాలని సూచించారు.

**ప్రతి కొనుగోలుదారుడు మూడు ముఖ్యమైన విషయాలను తప్పక పరిశీలించాలని ఆయన సూచించారు:**

1. హెచ్ఎండీఏ లేక్స్ మ్యాప్: కొనే ప్లాట్ చెరువు శిఖం (ఫుల్ ట్యాంక్ లెవెల్) లేదా బఫర్ జోన్‌లో ఉందో లేదో సరిచూసుకోవాలి.
2. భువన్ పోర్టల్: ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ డేటాతో సరిపోల్చుకుని, అది ప్రభుత్వ భూమి కాదని నిర్ధారించుకోవాలి.
3. స్థానిక విచారణ: స్థానికంగా ఉండే టీ కొట్టు దగ్గర మాట్లాడితే చాలు, అధికారిక పత్రాల్లో లేని ఎన్నో వివాదాల చరిత్ర బయటపడుతుంది.

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం కొనసాగితే మిలిటెంట్ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి ప్రశ్నిస్తే తాను ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని, కాబట్టి ఏపీలోనే పోరాటం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం బాధాకరమని ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొంత బకాయి ఉన్నప్పటికీ అక్కడ అమలవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం మెరుగ్గా ఉందని అన్నారు. విద్యార్థుల పూర్తి ఫీజును అక్కడ ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. తెలంగాణలో మాత్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.35 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.15 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల విడుదలతో పాటు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి

నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

## "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా? కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### నిజామాబాద్ ఆరోగ్య సేవలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష.. కీలక ఆదేశాలు

ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

### జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు. జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు.

# ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం

ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఫెర్రీలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 41 మంది గల్లంతయ్యారు. మదురా దీవి సమీపంలో ఆదివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో మొత్తం 271 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. 'కెఎంపీ ముతియారా సెంటోసా-2' అనే ప్యాసింజర్ ఫెర్రీ ఆదివారం ఉదయం సురబాయలోని తంజుంగ్ పెరాక్ పోర్ట్ నుంచి దక్షిణ సులవేసిలోని మకస్సర్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో మదురా దీవి సమీపానికి చేరుకోగానే పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే సురబాయ సెర్చ్, రెస్క్యూ కార్యాలయ అధికారులు, సమీపంలోని ఇతర నౌకల్లోని సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం నుంచి ఇప్పటివరకు 225 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడి ఒడ్డుకు చేర్చాయి. ఐదు మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన మిగతా 41 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి

PKOC-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. PKOC-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. గ్రాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.

**25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుంది..**

తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 3 ఆగస్టు, 2026 వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు PKOC-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అఫ్ ఇండియా ట్రస్ట్ (ఎన్ జి ఓ)
















**-జాతీయ కమిటీ నియామకం -- మానవ హక్కుల పరిరక్షణలో కొత్త అధ్యాయానికి శ్రీకారంలి**

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ, మహిళలు, పిల్లలు, యువత, వృద్ధులు, దివ్యాంగులు మరియు అణగారిన వర్గాల సంక్షేమం కోసం సేవలందిస్తున్న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు చైర్మన్ మొహ్మద్ తక్దీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో క్రింది నాయకులను జాతీయ కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జాతీయ కార్యవర్గం

మొహ్మద్ తక్దీర్ -- నేషనల్ చైర్మన్ & వ్యవస్థాపకులు

మ్యాకల పర్శరాములు -- నేషనల్ వర్కింగ్ చైర్మన్

సనా -- నేషనల్ జనరల్ సెక్రటరీ

అశ్రఫ్ సుల్తానా -- నేషనల్ నేషనల్ జాయింట్ సెక్రెటరీ

రమ్య - నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్

ఈ సందర్భంగా నూతన జాతీయ కమిటీ సభ్యులు దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం మరియు గ్రామ స్థాయిలో సంస్థను బలోపేతం చేస్తూ, మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఉచిత న్యాయ సహాయం, మహిళలు మరియు చిన్నారుల రక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అలాగే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అఫ్ ఇండియా దేశవ్యాప్తంగా పారదర్శకత, న్యాయం, సమానత్వం మరియు మానవ గౌరవ పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. త్వరలో జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల మరియు గ్రామ కమిటీల విస్తరణతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. “జస్టిస్ ఈక్వలిటీ హ్యూమానిటీ “ అనే నినాదంతో దేశంలోని ప్రతి పౌరుడి హక్కుల పరిరక్షణ కోసం సంస్థ నిరంతరం సేవలు అందించనున్నట్లు జాతీయ కమిటీ స్పష్టం చేసింది.

# ఇతర పార్టీల పై వ్యతిరేకత.. బీఆర్ఎస్‌లోకి వలసలు

**-రోజురోజుకూ పుంజుకుంటున్న గులాబీ పార్టీ బలం**

( ఆగస్టు - 3- హంస కలం వార్త )

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారిలి మాధవరం కృష్ణారావు గారి ప్రోద్బలంతో బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్,రాయల కార్తిక్ సమక్షంలో మాదాపూర్ డివిజన్ లో చేరికలు

**-శేర్లింగంపల్లి :**

నియోజకవర్గంలో ఇతర పార్టీలు పై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా బలం పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా గులాబీ గూటికి క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. తాజాగా మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



**-కేటీఆర్ చేతుల మీదుగా..**

కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అండదండలతో,బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్ మరియు కార్తిక్ ఆధ్వర్యంలో మాదాపూర్ బీ. జే. పి మాజీ అధ్యక్షుడు మదనాచారి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) స్వయంగా ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కే. టీ. ఆర్ సూసించారు.ఈ చేరికల కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకులు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, అభినంద్,తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా నూతన పదాధికారులను సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (అర్బన్) భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఫతేనగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు యాదగిరి , కూకట్‌పల్లి నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా బాలాజీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి. వినోద్ కుమార్ గౌడ్ నియమితులైన సందర్భ ంగా, వారు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా నియమితులైన ఇద్దరు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ గుర్తించి తగిన గౌరవం కల్పిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా, బీసీ వర్గాల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ చేర్చాలని సూచించారు. అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో



భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు సి. హెచ్. శ్రీనివాస్ గౌడ్, అత్తికరి మల్లేష్, సతీష్ గౌడ్, ఎమ్.ఎస్ రెడ్డి, సూరిబాబు, సంతోష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాలు ఆలయంలో పాల్గొన్నారు

( ఆగస్టు - 3- హంస కలంవార్త )



ఆదివారం జరుగు కూకట్ పల్లి చిత్తారమ్మ బోనాలు మరియు మూసాపేట పోచమ్మ దేవాలయం వద్ద బోనాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కూకట్ పల్లి రామాలయంలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ప్రధానంగా ట్రాఫిక్, శానిటేషన్ ,విద్యుత్ శాంతిభద్రతలు మొదలగు విషయాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ..అలాగే అమ్మవార్లకు జరిగే కైంకర్యాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూజారులు కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని భక్తులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.. శానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలిపారు.. ఎటువంటి ఇబ్బంది ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాలని ప్రతిక్షణం పర్యవేక్షించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్లు సూర్యారావు, హిమగిరిరావు, ఆనందరావు, నాయనేని తులసీరావు మరియు నాగరాజు, ప్రభాకర్ ,విష్ణు చైతన్య, సంతోష్ ,మహేష్ అన్ని విభాగాల అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ..



( ఆగస్టు - 3- హంస కలంవార్త )

ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం డి.పోచంపల్లి నివాసులు బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గ BRS నేత లిదుండిగల్ మునిసిపల్ Ex. చైర్మన్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోట్‌బుక్‌ల పంపిణీ ద్వారా విద్యార్థులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి లి చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి , జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కోల్తూర్ మల్లేష్,ౢూజూ జుఇ. వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు లద్దిపీర్ల బిక్షపతి గౌడ్, ఈ.శ్రీనివాస్ గౌడ్, దార మహేష్, శంకరప్ప, మేడల వెంకటేష్ గౌడ్, నిసీత్ చౌదరి, శంకర్ గౌడ్, సాయి, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ కాలనీలో బీటీ రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్... అశోక్ నాయక్

( ఆగస్టు - 3- హంస కలంవార్త )



మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు అగ్రిగోల్డ్ కాలనీలో ఆవార్డ్ కౌన్సిలర్ అడోత్ అశోక్ నాయక్ బిటి రోడ్డు ప్రారంభించి దగ్గరుండి అయొక్క పనులను పరిశీలించారు. అగ్రిగోల్డ్ కాలనీ ఏర్పడి 15సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు పాలించిన గత పాలకులు ఏరోజు కూడా ఈ కాలనిని పట్టించుకోలేదు అని అన్నారు. కానీ నిన్న జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో అశోక్ నాయక్ ఇచ్చినటువంటి హామీ మేరకు ఈ యొక్క బీటీ రోడ్లు వేయంచడం జరుగుతుంది అని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి తీర్చడం జరుగుతుంది అని అన్నారు. కాలని వాసులు కౌన్సిలర్ చేస్తున్నటువంటి పనుల మీద హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి వెంట వార్డు అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, పల్లె భాస్కర్, జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయలాంటి గొప్ప వరం
## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య



( ఆగస్టు - 3- హంస కలంవార్త )

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయలాంటి వరమని, దానిపై కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ బోయినిపల్లి మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య అన్నారు. సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని, కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, మేడారం, లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్, మిడ్ మానేరు వంటి అనేక నిర్మాణాలు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగమని గుర్తు చేశారు. రైతులకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇంతకాలం నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి మిడ్ మానేరు జలాశయం నిండేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు.మార్లపేట గ్రామంలోని వరద కాలువ ద్వారా విలాసాగర్ చెరువును గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ప్రత్యేక చొరవతో రూ.2 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ ద్వారా నింపించి రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేశారని తెలిపారు. ఆ సందర్భంగా స్థానిక రైతులు కేటీఆర్‌కు అభినందనలు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేసీఆర్‌పై అసత్య ఆరోపణలు చేస్తూ బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకెల సత్యనారాయణ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి కర్ణాకర్, మల్లారెడ్డి, స్వామి, బత్తిని కమల్ గౌడ్, బోయినీ రాజు, కన్నం సాగర్, మాల్లారపు చందు, తొంటి మధు, లింగయ్య, హుస్సేన్, దూస మధు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి రూ.3.50 లక్షల విలువైన బంగారు గొలుసు విరాళం



( ఆగస్టు - 3- హంస కలంవార్త )



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఓ భక్త కుటుంబం భక్తిశ్రద్ధలతో సుమారు రూ.3.50 లక్షల విలువైన 37 గ్రాముల రాళ్లతో కూడిన మిశ్రమ బంగారు గొలుసును విరాళంగా అందజేసింది.దేవస్థానం రికార్డుల ప్రకారం, వేములవాడ బ్రహ్మంగారి వీధికి చెందిన శ్రీ బై విద్యాసాగర్, సురేఖ దంపతులు సోమవారం (03-08-2026) స్వామివారికి ఈ రాళ్లతో కూడిన మిశ్రమ బంగారు గొలుసును కానుకగా సమర్పించారు. దేవస్థానం అధికారులు ఈ గొలుసు బరువు 37 గ్రాములు, విలువ సుమారు రూ.3,50,000గా నమోదు చేశారు.ఈ సందర్భంగా దాతలు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి కి బంగారు గొలుసును అందజేయగా, దేవస్థానం తరపున అధికారిక రసీదును జారీ చేసి విరాళాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ) నవీన్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.దేవస్థానం అధికారులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుగ్రహంతో వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.భక్తులు బంగారం, వెండి, నగదు రూపంలో అందించే విరాళాలు దేవస్థానం అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, అలాగే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగించబడుతున్నాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

# చేపల వేటకు వెళ్లిన యువకులను చితక బాదిన అటవీ శాఖ సిబ్బంది

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

జన్నారం మండలం ఇంధన్ పల్లి నాయకపు గూడ కు చెందిన ఐదుగురు యువకులను వాగులో చేపలు పడుతున్నారన్న కారణంతో అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు ఆయన సిబ్బంది దాడి చేసి వారిని ఇష్టమొచ్చినట్టు వీపులపైన, చేతులపైన కర్రలతో కొట్టినారు.ఒక యువకుని చేతి వేలు విరిగింది, విషయం తెలిసిన సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకపుగూడ చేరుకొని, బాధితులతో మాట్లాడి, జరిగిన విషయం అంతా తెలుసుకొని, గ్రామ ప్రజలందరితో సమావేశమై వారికి మనో ధైర్యాన్ని కల్పించి మాట్లాడనైనది. కామ్రేడ్ కనికరపు అశోక్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గతంలో కూడా 10 మంది మహిళలను ఈ చేపల వేట చేసినందుకు, రోజంతా రేంజ్ లో బంధించి సాయంత్రం గొడవ అనంతరం విడిచిపెట్టినారని ఈ విధంగా ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు అధికమైనాయని అన్నారు. అట్లనే జన్నారం మండల గ్రామాల రోడ్లు, ఇండ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సప్లై కాకుండా అడ్డుకొని, జన్నారం మండల అభివృద్ధికి ఆటంకంగా ఈ ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు పెరిగిపోయినాయి అన్నారు. అన్యాయంగా ఆదివాసి యువకులపై



దౌర్జన్యంగా దాడి చేసి గాయ పరచిన ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేసి, వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కామ్రేడ్ కొండగుడ్ల లింగన్న పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఆదివాసులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని ,ఫారెస్ట్ దౌర్జన్యాలు ఆపకపోతే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరి స్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి లక్ష్మణ్, కూకటి కారు బుచ్చయ్య సిపిఎం మండల నాయ కులు. ఆ గ్రామ బాధితులు మరియు రాజేందర్ ప్రకాష్, కృష్ణ,రాయ శ్రీను ఆ గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# ప్రజా కళల్ని ప్రోత్సహించాలి

**-ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహా**

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

యాదాద్రి భువనగిరి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ గాయని జానకి సంస్కరణ సభ స్థానిక సుందరయ్య భవన్ లో సోమవారం నిర్వహించారు. గంటపాక శివ అధ్యక్షతన జరిగిన సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహా పాల్గొని ప్రసంగించారు... దేశవ్యాప్తంగా ప్రముఖ గాయని జానకి వందలాది పాటలతో దేశాన్ని గర్వించదగినటువంటి గానంతో తన జీవితాన్ని ప్రస్తావించి అభ్యుదయ ఆలోచనలతో అనేక అవార్డులు వచ్చినా కూడా వాటికి తిరస్కరించి ప్రజల కోసం ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం నిరంతరం కృషి చేసినటువంటి గాన కోకిల జానకి అని అన్నారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ అరుణోదయ నాగన్న అభ్యుదయ ఆలోచనతో తన పాటలతో ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలకపాత్ర వహించి వయసు మీద పడుతున్న కూడా ప్రజల కోసమే చిరస్థాయిగా నిలవాలని ఒక అభ్యుదయ శాస్త్రంగా వలచుకొని ఎక్కడో



చీకాకోనగరాన పుట్టినటువంటి ఎర్రజెండ అని గ్రామస్థాయి దాకా పాట రూపంలో తీసుకువచ్చినటువంటి గొప్ప సామాజిక సాంస్కృతిక అభ్యుదయ ఆలోచనతో ఉన్నటువంటి వ్యక్తి అరుణోదయ నాగన్న అని అన్నారు. సుందరయ్య భవన్లో నిర్వహించినటువంటి ఐక్య సాంస్కృతిక కళాకారుల చైతన్యంతో మనమందరం ఏకతాటి పైకి రావడం ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో మనందరం ఒకే వేదిక మీద ఉండి మతోన్మాద భావాజాలన్నీ పాట రూపంలో నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, గంటేపాక శ్రీకృష్ణ,పిఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ,తెలంగాణ సాహితి జిల్లా కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి, రచయిత కళ్యాణి, అరుణోదయ జిల్లా బాధ్యులు ఆర్ ఉదయ్, భాస్కర్ నాయక్, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేశం, పిఎన్ఎం నాయకులు బర్రె మధు, మద్దూరు సాయి, శివగళ్ల సంపత్, గుర్రం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కొడారి చారిటబుల్ ట్రస్ట్ సేవలు దినదినాభివృద్ధి చెందాలి





**-ట్రస్ట్ ప్రారంభంలో తుళ్లూరి బ్రహ్మయ్య**
**-విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

జర్నలిస్టుగా 20 ఏళ్ల నుండి ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో సేవలందిస్తూ నేడు కొడారి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సేవా సంస్థను ప్రారంభించుకోవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన చారిటబుల్ ట్రస్టు ప్రారంభం, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరూ అంకితభావంతో విద్యనభ్యసిస్తూ ట్రస్టుల ద్వారా అందజేస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొడారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు రూ.22వేల విలువైన 400 నోటు పుస్తకాలు, పెన్నులను 60 మంది విద్యార్థులకు అందించిన ఆయన ఇటువంటి కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అంది వచ్చే అవకాశాలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఇటువంటి తరుణంలో విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువులలో రాణిస్తూ ప్రభుత్వ కళాశాలల ప్రతిష్టను పెంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.కొడారి చారిటబుల్ ట్రస్ట్ మరిన్ని సేవలందించాలి: దోసపాటి పిచ్చేశ్వర రావు.సేవ రంగంలోకి అడుగుపెట్టిన జర్నలిస్టు కొడారి వెంకటేశ్వర్లు నెలకొల్పిన ట్రస్టు ద్వారా మరిన్ని సేవలను నిరుపేద ప్రజలకు అందించేలా దినదిన అభివృద్ధి చెందాలని ఎస్ కే టి సంస్థల డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు అన్నారు. నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలన్న ఆలోచన రావడం అభినందించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడు. సేవ భావాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు పలు సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. విద్యతోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాలను అందిపుచ్చుకుని చదువులలో మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి షర్ఫుద్దీన్, మండల మాజీ కోఆప్షన్ ఎస్కే ఖదీర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ఉషారాణి, బొబ్బల నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు తునికేసి సురేందర్ రెడ్డి, కుడారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొడారి వెంకటేశ్వర్లు, కిలారి శేషగిరిరావు, ఉప సర్పంచ్ అంజిబాబు, గాయకుడు నిట్టా రాజు, లెక్చులర్లు పృధ్వి రాజ్, సుధారాణి, అరుణ, స్పందన, రాఘవేంద్ర, రవీందర్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం అందజేత

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి బోడపుంటి నరేష్ 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినారు అందుకు గాను ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





( ఆగస్టు - 3- హంస కలంవార్త )

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని వైద్యాధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న చికిత్స, మందుల లభ్యత, అత్యవసర వైద్య సేవలు, ఆసుపత్రిలో ఉన్న వసతులపై సమగ్రంగా ఆరా తీశారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, వాటి కాలపరిమితి, అవసరమైన అన్ని రకాల మందులు సరిపడా ఉన్నాయా లేదా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే కొరత ఉన్న వైద్య, పారామెడికల్ సిబ్బంది వివరాలను సేకరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 108 అంబులెన్స్ సేవల పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సమయం, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అంబులెన్స్ సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్వో)తో ఫోన్‌లో మాట్లాడిన బీర్ల అయిలయ్య ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది కొరత, మందుల లభ్యత, గడువు ముగిసే మందుల పరిస్థితి, 108 అంబులెన్స్ సేవలు తదితర అంశాలపై పూర్తి నివేదికను వెంటనే అందజేయాలని



ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో చికిత్స అందేలా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: బీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్



( ఆగస్టు - 3- హంస కలంవార్త )

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో పదేపదే చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడేలా కఠిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు కల్పించి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించే విధంగా పటిష్టమైన వ్యవస్థను అమలు చేయాలని కోరారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్, శశి, విష్ణు, వరుణ్, ఆదిత్య, ఋషి కుమార్, వివేక్, సిద్ధార్థ, రాకేష్, మహేష్, అనీష్, అబి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా -- తల్లిదండ్రులు ముందుకు రావాలి: డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

( ఆగస్టు - 3- హంస కలంవార్త )



గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణలో అత్యంత ప్రభావవంతమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున, అర్హులైన ప్రతి బాలికకు తప్పనిసరిగా టీకా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ) డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ టీకా వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) మరియు గుర్తించిన టీకా కేంద్రాల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. టీకా అనంతరం 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.హెచ్‌పీవీ టీకాపై ఉన్న అపోహలను ప్రజలు నమ్మవద్దని, ఇది పూర్తిగా సురక్షితమైన టీకా అని చెప్పారు. కొంతమందిలో ఇంజెక్షన్ ఇచ్చిన చోట స్వల్ప నొప్పి లేదా తేలికపాటి జ్వరం వంటి లక్షణాలు కనిపించినా అవి తాత్కాలికమేనని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకా అందేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ కోరారు. బాలికల భవిష్యత్తు ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆందోళన

( ఆగస్టు - 3- హంస కలంవార్త )

స్థానిక తహసీల్దార్ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు అవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో సమావేశంలో మాట్లాడారు.రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర ప్రజా సేవలకు సంబంధించిన పనులు ఆలస్యమవుతున్నాయని వారు ఆరోపించారు. పలుమార్లు కార్యాలయానికి వెళ్లినా సరైన స్పందన లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి పోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## తోర్నాలలో రాష్ట్రకూటుల నాటి ఆత్మార్పణ వీరగల్లు

**-వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యం ఈ అరుదైన శిల్పం**

( ఆగస్టు - 3- హంస కలంవార్త )



సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని తోర్నాల(తోరణాల) గ్రామం మరోసారి చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో చెట్ల మధ్య రాష్ట్ర కూట రాజుల కాలం(క్రీ.శ. 10--11వ శతాబ్దం) నాటి అరుదైన ఆత్మార్పణ వీరగల్లు శిల్పం వెలుగులోకి వచ్చింది. ఈ శిల్పాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, ఔత్సాహిక చరిత్రకారుడు నంగునూరుకు చెందిన కొలిపాక శ్రీనివాస్ సోమవారం గుర్తించారు. దాదాపు వెయ్యేళ్ల చరిత్రను మోస్తున్న ఈ శిల్పం రాష్ట్రకూటుల కళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర కూటుల కాలం నాటి సామాజిక,మత విశ్వాసాలకు అద్దం పడుతుందని కొలిపాక శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ వీరగల్లును రెండు అంతస్తులుగా చెక్కడం విశేషం. దిగువ భాగంలో ఒక వీరుడు తన జీవితాన్ని శివునికి అంకితం చేస్తున్న దృశ్యాన్ని అత్యంత సహజంగా మలిచారు. వీరుడి తలపై కొప్పు కట్టి, దానికి పొడవైన రుమాలు చుట్టిన తీరు ఆకట్టుకుంటుంది. తొడల వరకు ఉండే వస్త్రధారణ, నడుము నడి కట్టు, చేతులకు కడియాలు, చెవులకు పెద్ద కుండలాలు వంటి ఆభరణాలు ఉండడం విశేషం. ఈ శిల్పం అప్పటి దుస్తులు, వస్త్రధారణ, సంస్కృతికి అద్దం పడుతున్నాయి. వీరుడు కుడి చేతిలో ఎత్తి పట్టుకున్న కత్తిని భుజానికి ఆనించి, అదే కత్తితో తన తలను తానే నరుక్కుని ఆత్మార్పణం చేసుకున్న దృశ్యాన్ని శిల్పి అత్యంత నైపుణ్యంతో చెక్కాడు. ఎడమ చేతిలో ఫలం లేదా శివ లింగాన్ని పట్టుకుని ఉండటం శైవ సంప్రదాయానికి సంకేతంగా భావిస్తున్నారు. శిల్పంలోని రెండో అంతస్తులో ఇద్దరు దేవతా స్త్రీల లేదా అప్సరసల మధ్య వీరుడు స్వర్గ లోకానికి చేరినట్లు చిత్రీకరించారు. వీరమరణం పొందినవారు దేవలోకానికి చేరతారనేశైవ సంప్రదాయంలోని విశ్వాసాన్ని ఈ దృశ్యం ప్రతిబింబిస్తోందని చరిత్రకారులు విశ్లేషిస్తున్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన వారితో పాటు, తమ ఆరాధ్య దైవానికి ఆత్మార్పణం చేసిన వీరులకు ఇలాంటి వీరగల్లులను ప్రతిష్ఠించే సంప్ర దాయం రాష్ట్రకూటుల కాలంలో విస్తృతంగా ఉండేదని పేర్కొంటున్నారు. ఈ శిల్పం శైలిని పరిశీలిస్తే ఇది ఆత్మార్పణ వీరగల్లుగా స్పష్టంగా గుర్తించవచ్చని కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. శివుడి మీద అపారమైన భక్తితో తమ ప్రాణాలను అర్పించిన వీరుల జ్ఞాపకార్థం ఇలాంటి శిల్పాలను నెలకొల్పే ఆచారం దక్షిణ భారతదేశంలో నెలకొంది. ముఖ్యంగా రాష్ట్రకూటులు, అనంతరం కాకతీయుల కాలంలో కొనసాగిందని చరిత్రకారులు పేర్కొంటున్నారు. తోర్నాల(తోరణాల) గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే పలు చారిత్రక ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా గుర్తించిన వీరగల్లు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రాంతంలో సమగ్ర పురావస్తు సర్వే నిర్వహిస్తే మరిన్ని శాసనాలు, శిల్పాలు, ఆలయ అవశేషాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని చరిత్ర పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఈ విలువైన శిల్పం చెట్ల మధ్య నిర్లక్ష్యంగా ఉంది. దీంతో వర్షాలు, ఎండలు, ప్రకృతి ప్రభావం వల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు వెంటనే స్పందించి శిల్పాన్ని శాస్త్రీయంగా సంరక్షించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు చరిత్ర తెలిసేవిధంగా సమాచార ఫలకాన్ని ఏర్పాటు చేసి, చారిత్రక వారసత్వంగా గుర్తింపు కల్పించాలని చరిత్రకారులు కోరుతున్నారు. చరిత్రను మౌనంగా మోస్తున్న రాష్ట్రకూటుల నాటి ఈ ఆత్మార్పణ వీరగల్లు, తెలంగాణ ప్రాచీన వారసత్వానికి మరో అరుదైన ఆభరణంగా నిలుస్తుందని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

## రైస్మిల్లులో ఉన్న ధాన్యాన్ని తనిఖీ చేసిన అధికారులు

**-సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ఆధ్వర్యంలో తనిఖీలు**

( ఆగస్టు - 3- హంస కలంవార్త )



కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామ శివారులో రైస్ మిల్ పై సోమవారం సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రైస్ మిల్లులో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మిల్లులో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. ధాన్యం నిలువలను, బియ్యం నిల్వలను పరిశీలించారు. రికార్డుకు ఉన్న వివరాలను స్టాక్ వివరాలను పరిశీలించి సివిల్ సప్లై అధికారులకు నివేదించారు.రైస్ మిల్ యజమానుల మధ్య ఇటీవల జరిగిన గొడవ వల్లనే ఫిర్యాదులు చేసుకున్నట్లు సమాచారం. రైస్ మిల్ యజమానుల ఫిర్యాదు మేరకే సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలకు వచ్చినట్లు తెలుస్తోంది. గత 12 సంవత్సరాలుగా తాము ఏ డిఫాల్ట్ చేయలేదని రైస్ మిల్ యజమాని భూమేష్ గుప్తా తెలిపారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు చేయడం వల్లే తనిఖీలకు వచ్చినట్లు తెలుస్తుంది అన్నారు. బిల్లులో స్టాక్ ఉన్నట్లు తెలిపారు. భాగస్వాముల మధ్య వచ్చిన విభేదాలు తో ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది.

# బిజినెస్

## యూపీఐలో పెద్ద మార్పు.. ఇక ప్రతి చెల్లింపూ ఒక్క క్లిక్‌తో కాదు!



యూపీఐ చెల్లింపుల్లో త్వరలో కొత్త భద్రతా విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. డిజిటల్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలకు అదనపు నిర్ధారణ విధానాన్ని తీసుకురావాలని బ్యాంకులు భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు (ఆర్‌బీఐ) ప్రతిపాదించాయి. దీనికి ఆమోదం లభిస్తే ప్రమాద సూచనలు ఉన్న కొన్ని యూపీఐ చెల్లింపులు ఒక్క క్లిక్‌తో పూర్తికావు. వినియోగదారుడి నుంచి మరోసారి స్పష్టమైన అంగీకారం తీసుకున్న తర్వాతే లావాదేవీ పూర్తవుతుంది. బ్యాంకుల ప్రతిపాదన ప్రకారం.. మోసాల గుర్తింపు వ్యవస్థ ఏదైనా లావాదేవీని అనుమానాస్పదంగా గుర్తిస్తే వినియోగదారుడి స్క్రీన్‌పై 'వం/చీశ' నిర్ధారణ సందేశం కనిపిస్తుంది. వినియోగదారుడు "Yes' ఎంచుకున్న తర్వాతే చెల్లింపు పూర్తవుతుంది. సాధారణ యూపీఐ లావాదేవీలకు ఈ అదనపు దశ ఉండదు. ప్రమాద సూచనలు కనిపించిన సందర్భాల్లో మాత్రమే ఇది అమల్లోకి వస్తుంది. ఇటీవల కాలంలో యూపీఐ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ కస్టమర్ కేర్ పేరుతో వినియోగదారులను మోసగించి డబ్బు బదిలీ చేయిస్తున్నారు. యూపీఐ చెల్లింపులు వెంటనే పూర్తవడం వల్ల డబ్బు వెళ్లిపోయిన తర్వాతే చాలామందికి మోసం జరిగిన విషయం తెలుస్తోంది. ఇలాంటి ఘటనలను తగ్గించేందుకు చెల్లింపునకు ముందు కాసేపు ఆలోచించే అవకాశం కల్పించడమే ఈ ప్రతిపాదన వెనుక ఉద్దేశమని బ్యాంకులు భావిస్తున్నాయి. అయితే అన్ని భారీ విలువ గల లావాదేవీలపై తప్పనిసరిగా ఆలస్యం విధించడం లేదా కూలింగ్ పీరియడ్ పెట్టడాన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. అలా చేస్తే యూపీఐ ప్రధాన బలమైన వేగం, సౌలభ్యం దెబ్బతింటాయని చెబుతున్నాయి. అందుకే ప్రతి లావాదేవీకి కాకుండా ప్రమాద సూచనలు ఉన్న వాటికే అదనపు నిర్ధారణ ఉండాలని సూచించాయి.

## వాహనాలు పరస్పరం మాట్లాడుకునేలా- అత్యాధునిక భద్రతా వ్యవస్థకు కేంద్రం ప్రతిపాదన



రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వాహనాల మధ్య నేరుగా సమాచారం పంచుకునే వెహికల్ టు వెహికల్ (M2M) కమ్యూనికేషన్ వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సాంకేతికత అమల్లోకి వస్తే వేగం, దిశ, స్థానం వంటి వివరాలను వాహనాలు ఒకదానితో మరోటి పంచుకుని ప్రమాదాలపై ముందుగానే హెచ్చరికలు ఇవ్వగలవు. ప్రతిపాదన ప్రకారం 2027 అక్టోబర్ 1 నుంచి తయారయ్యే వీ2వీ సదుపాయం ఉన్న వాహనాలు ఏఐఎస్-230 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. 2028 అక్టోబర్ 1 నుంచి ఎల్, ఎం, ఎన్ కేటగిరీల్లోని అన్ని వాహనాలకు ఈ వ్యవస్థ తప్పనిసరి చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. కొత్త నిబంధనల అమలుకు ముందు వాహన తయారీ సంస్థలు, ఇతర భాగస్వాములు అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు తగిన సమయం కల్పించేందుకే దశలవారీ అమలు విధానాన్ని ఎంచుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. M2M సాంకేతికతతో సమీపంలో ఉన్న వాహనాలు వేగం, స్థానం, ప్రయాణ దిశ, వేగం పెరగడం లేదా తగ్గడం వంటి సమాచారాన్ని తక్షణమే పరస్పరం పంచుకుంటాయి. దీంతో ముందున్న వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేయడం, ఢీకొనే ప్రమాదం, అసురక్షిత లేన్ మార్పు, అత్యవసర సేవల వాహనం సమీపిస్తున్న సందర్భాల్లో డ్రైవర్‌కు ముందుగానే హెచ్చరిక అందుతుంది. ఈ వ్యవస్థ కంటికి కనిపించని దూరంలో ఉన్న వాహనాల సమాచారాన్ని కూడా అందించగలదని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థలు, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) సామర్థ్యాన్ని ఇది మరింత పెంచుతుందని వివరించింది. దీంతో ప్రమాదాలను ముందుగానే అరికట్టడం సులభమవుతుందని అభిప్రాయపడింది.

## ఫుడ్ డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్.. జొమాటో, స్విగ్గీకి గట్టి పోటీ!




ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి ప్రవేశించేందుకు సిద్ధమైంది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ సంస్థ, ఆగస్టు 15 నాటికి బెంగళూరులో తమ ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్న జొమాటో, స్విగ్గీ వంటి సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేలా, రెస్టారెంట్లకు ఆకర్షణీయమైన ఆఫర్లతో ఫ్లిప్‌కార్ట్ ముందుకు వస్తోంది.

**-కేవలం 10శాతం కమిషన్ వసూలు**

ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు రెస్టారెంట్ల నుంచి 16 నుంచి 30 శాతం వరకు కమిషన్ వసూలు చేస్తుండగా, ఫ్లిప్‌కార్ట్ మాత్రం కేవలం 10 శాతం కమిషన్‌కే సేవలు అందించాలని నిర్ణయించింది. ఈ తక్కువ కమిషన్ విధానం రెస్టారెంట్లకు భారీ ఉపశమనం కలిగించనుంది. ఇప్పటికే బెంగళూరు వ్యాప్తంగా రెస్టారెంట్లను తమ ప్లాట్‌ఫామ్‌పైకి చేర్చుకునే (ఆన్‌బోర్డింగ్) ప్రక్రియను ఫ్లిప్‌కార్ట్ ప్రారంభించింది. కార్యకలాపాల సంసిద్ధతను కూడా పరీక్షిస్తున్నట్లు రెస్టారెంట్ భాగస్వాములు తెలిపారు. ఈ సేవలు ఫ్లిప్‌కార్ట్ ప్రధాన యాప్‌తో పాటు ప్రత్యేకంగా రూపొందించిన ఫుడ్ డెలివరీ యాప్‌లో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలను ఫ్లిప్‌కార్ట్ ప్రభుత్వ మద్దతు ఉన్న 'ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్' (ఓఎన్‌డీసీ) వేదికగా నిర్మిస్తోంది. దీనివల్ల వ్యాపారులకు ఖర్చులు తగ్గడంతో పాటు దశలవారీగా సేవలను విస్తరించేందుకు వీలవుతుంది. తొలుత బెంగళూరులో సేవలు ప్రారంభించి, వినియోగదారుల స్పందన ఆధారంగా మార్పులు చేసి, ఆ తర్వాత ఇతర నగరాలకు విస్తరించాలని కంపెనీ భావిస్తోంది. గతంలో 'ఫ్లిప్‌కార్ట్ మినిట్స్' సేవలకు కూడా ఇదే తరహా వ్యూహాన్ని అనుసరించింది. తక్కువ యూజర్ బేస్‌తో నియంత్రిత పద్ధతిలో ఫుడ్ డెలివరీలోకి ప్రవేశిస్తామని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తి గతంలోనే సంకేతాలు ఇచ్చారు. ఫ్లిప్‌కార్ట్ రాకతో జొమాటో, స్విగ్గీల ఆధిపత్యానికి సవాల్ ఎదురుకానుంది. ఇప్పటికే తక్కువ కమిషన్ మోడల్‌తో రాపిడోకు చెందిన 'ఓన్లీ' కూడా మార్కెట్లో ఉంది. ఫ్లిప్‌కార్ట్ వంటి పెద్ద సంస్థ రంగంలోకి దిగడంతో కమిషన్లు, ధరలపై పోటీ మరింత తీవ్రమవుతుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ-కామర్స్, క్విక్ కామర్స్‌కు అతీతంగా తమ వినియోగదారుల పర్యావరణ వ్యవస్థను విస్తరించాలనే ఫ్లిప్‌కార్ట్ విస్తృత వ్యూహంలో ఈ చర్య ఒక భాగం.

## అమెరికా క్రికెటర్ అఖిలేశ్ రెడ్డిపై ఐసీసీ నిషేధం- ఎందుకంటే..!



అంతర్జాతీయ క్రికెట్‌లో మరో అవినీతి ఉదంతం కలకలం రేపింది. అమెరికా (యూఎస్ఏ) క్రికెటర్ బౌడుగం అఖిలేశ్ రెడ్డిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎనిమిదేళ్ల పాటు నిషేధం విధించింది. 2025లో జరిగిన అబుదాబి టీ10 లీగ్‌లో అఖిలేశ్ రెడ్డి అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన చర్యలు తీసుకుంది. ఈ నిషేధం 2025 నవంబర్ 21 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఐసీసీ వెల్లడించింది. ఐసీసీ యాంటీ కరప్షన్ ట్రైబ్యునల్ విచారణలో అఖిలేశ్ రెడ్డిపై మూడు ప్రధాన ఆరోపణలు రుజువయ్యాయి. టీ10 లీగ్‌లో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడం, సహచర ఆటగాడిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ పరుగులు ఇవ్వాలని కోరడం, విచారణను అడ్డుకునే ఉద్దేశంతో తన ఫోన్‌లోని వాట్సాప్ సందేశాలు, కాల్ లాగ్‌లను డిలీట్ చేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు ట్రైబ్యునల్ నిర్ధారించింది. 2025 నవంబర్ 19న అస్పిన్ స్టాలియన్స్ జట్టు తమ తొలి మ్యాచ్ ఆడటానికి ముందురోజు, అఖిలేశ్ రెడ్డి హోటల్ గదిలో తన సహచర బౌలర్‌ను కలిసి, ఎక్కువ పరుగులు ఇవ్వాలని కోరాడు. టీమ్ మేనేజ్‌మెంట్ సూచన మేరకే తాను ఇలా అడుగుతున్నట్లు అతడిని నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే, సదరు ఆటగాడు ఇందుకు నిరాకరించి, ఈ విషయాన్ని వెంటనే ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ దృష్టికి తీసుకెళ్లాడు. విచారణలో భాగంగా ఫోన్‌లోని డేటాను డిలీట్ చేయడంపై అఖిలేశ్ ఇచ్చిన వివరణలను ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. 26 ఏళ్ల అఖిలేశ్ రెడ్డి అమెరికా తరపున ఇప్పటివరకు నాలుగు టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

## అంతర్జాతీయ వేదికపై కశ్మీరీ ఎంఎంఏ ఫైటర్ సత్తా.. ఛాంపియన్‌కు చుక్కలు చూపిన ఓవైస్ యాకూబ్




అంతర్జాతీయ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ) యవనికపై ఓ భారతీయ యువకుడు సంచలనం సృష్టించాడు. జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఓవైస్ యాకూబ్, బల్గేరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక బ్రేవ్ సీఎఫ్ 107 ఈవెంట్‌లో అద్భుత విజయాన్ని నమోదు చేశాడు. ఇప్పటివరకు ఓటమి ఎరుగని, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన బల్గేరియా ఫైటర్ డెల్యన్ జార్జివ్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించాడు. ఈ విజయం పట్ల జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేస్తూ ఓవైస్‌కు అభినందనలు తెలిపారు. ఒమర్ అబ్దుల్లా కార్యాలయం 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. "బల్గేరియాలో అజేయ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి అద్భుత విజయం సాధించిన జమ్మూ కశ్మీర్ ఎంఎంఏ ఫైటర్ ఓవైస్ యాకూబ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఇది జమ్మూ కశ్మీర్‌తో పాటు దేశానికే గర్వకారణం. భవిష్యత్తులోనూ అతను మరిన్ని విజయాలు సాధించి, అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు" అని పేర్కొంది. ఆగస్టు 1న బల్గేరియాలోని బుర్గాస్ ఎరీనాలో జరిగిన ఈ పోరులో ఓవైస్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మొదటి రౌండ్ ప్రారంభమైన కేవలం 4 నిమిషాల్లోనే టెక్నికల్ నాకౌట్ (టీకేఓ) ద్వారా డెల్యన్ జార్జివ్‌ను ఓడించి తన కెరీర్‌లో చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నాడు. ఈ ఓటమితో జార్జివ్ కెరీర్‌లో తొలి పరాజయం నమోదైంది. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా మురాన్ గ్రామానికి చెందిన ఓవైస్, ఈ పోరులో అద్భుతమైన నిలకడ, పట్టుదల, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు పొందాడు. విజయం అనంతరం ఓవైస్ యాకూబ్ మాట్లాడుతూ.. "ఈ విజయం నాకు సర్వస్వం. నా కుటుంబం, జమ్మూ కాశ్మీర్ ప్రజలు, యావత్ దేశం ఆశలను మోస్తూ నేను బరిలోకి దిగాను. అజేయ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించడం ఒక కల నిజమైన క్షణం. అయితే ఇది ఆరంభం మాత్రమే. మరింత కష్టపడి పనిచేసి, ప్రపంచ వేదికపై గర్వంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మరిన్ని విజయాలు సాధిస్తాను" అని అన్నాడు. గతంలో కశ్మీర్ నుంచి పలువురు రెజ్లర్లు జాతీయ స్థాయిలో రాణించినప్పటికీ, ఎంఎంఏ క్రీడలో ఓవైస్ సాధించినటువంటి అంతర్జాతీయ మైలురాయిని ఇంతవరకు ఎవరూ చేరుకోలేదు.

# స్పోర్ట్స్

## అండర్-19 టీమిండియాతో తలపడనున్న ఆసీస్ కుర్రాళ్లు.. జట్టులో భారత సంతతి సంచలనం నీల్ పటేల్



భారత అండర్-19 జట్టుతో తలపడేందుకు ఆస్ట్రేలియా తమ 16 మంది సభ్యులతో కూడిన అండర్-19 జట్టును ప్రకటించింది. వచ్చే నెలలో జరగనున్న ఈ పర్యటనలో భారత సంతతికి చెందిన యువ సంచలనం నీల్ పటేల్‌కు చోటు దక్కడం విశేషం. ఈ టూర్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు టీమిండియా అండర్-19తో రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా మూడు 50 ఓవర్ల మ్యాచ్‌లు, రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. ఫాస్ట్ బౌలర్లు విల్ బైరమ్, కాసే బార్టన్‌లు ఈ జట్టు పేస్ దళాన్ని నడిపించనున్నారు. ఈ పర్యటనలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న ఆటగాడు నీల్ పటేల్. యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎస్‌డబ్ల్యూ) క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నీల్, కేవలం 16 ఏళ్ల వయసులోనే సిడ్నీ ప్రీమియర్ క్రికెట్ ఫస్ట్ గ్రేడ్‌లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1000కి పైగా పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. ఇంత చిన్న వయసులోనే ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలిచి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు భారత గడ్డపై తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. జట్టులోని ఇతర ముఖ్య ఆటగాళ్లలో విల్ బైరమ్, కాసే బార్టన్‌లు ఉన్నారు. ఈ ఏడాది జింబాబ్వేలో జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిధ్యం వహించినది వీరిద్దరే కావడం గమనార్హం. ఆ టోర్నీలో 17 ఏళ్ల బైరమ్ కేవలం 10.50 సగటుతో 10 వికెట్లు పడగొట్టి అద్భుతంగా రాణించాడు. బార్టన్ కూడా నాలుగు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అయితే, ఆ ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా సెమీ-ఫైనల్‌లో ఇంగ్లండ్ చేతిలో 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

## తొలిసారిగా బేబీ బంప్ ఫొటోలు షేర్ చేసిన సమంత.. సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్!



స్టార్ హీరోయిన్ సమంత తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, అభిమానులకు మరిచిపోలేని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇటీవల తాను గర్భవతినని వెల్లడించిన సమంత, ఇప్పుడు తొలిసారిగా బేబీ బంప్‌తో ఉన్న అధికారిక ఫొటోను పంచుకో వడంతో నెట్టింట ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. ఈ తాజా చిత్రంలో ఆమె మస్టర్డ్ యెల్లో రంగు కేప్ గౌన్‌లో, టర్కాయిస్ డ్రాప్ ఇయర్‌రింగ్స్, స్టైలిష్ బన్ హెయిర్‌స్టైల్‌తో ఎంతో అందంగా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఒకవైపు కెరీర్‌లో వరుస విజయాలను సాధిస్తూనే, మరోవైపు మాతృత్వపు తీపి అనుభూతిని స్వాగతించేందుకు సమంత సిద్ధమవుతున్నారు. ఇటీవల తన భర్త, దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించినప్పటి నుంచి, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆమె నేరుగా బేబీ బంప్ ఫొటోను షేర్ చేయడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. మరోవైపు, వృత్తిగత జీవితంలోనూ సమంత విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. సమంత సోలో హీరోయిన్‌గా నటించిన చిత్రాల్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఇది సరికొత్త చరిత్ర సృష్టించింది. రాబోయే రోజుల్లో సమంత పూర్తి ఆరోగ్యంతో ఉంటూ, ఈ కొత్త జీవితంలోకి సంతోషంగా అడుగుపెట్టాలని కోరుకుంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రార్థనలు, శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.

# బాక్సాఫీస్ వద్ద స్పైడర్ మ్యాన్ ప్రభంజనం
# ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల సునామీ




మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నిర్మించిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' చిత్రం ప్రపంచ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ సినిమా తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా 927 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,830 కోట్లు) వసూళ్లతో ఆల్ టైమ్ రెండో అతిపెద్ద గ్లోబల్ ఓపెనింగ్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. 2019లో విడుదలైన 'ఎవెంజర్స్: ఎండ్‌గేమ్' 1.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 11 వేల కోట్లు) వసూళ్లతో ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతోంది. టామ్ హాలండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం జూలై 30వ తేదీన విడుదలైంది. కేవలం అమెరికా, కెనడాల్లోనే 355 మిలియన్ డాలర్లు వసూలు చేసి, అక్కడ కూడా రెండో అతిపెద్ద డొమెస్టిక్ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఈ చిత్రం 572 మిలియన్ డాలర్ల భారీ కలెక్షన్లను సాధించింది. అత్యధికంగా చైనాలో 121 మిలియన్ డాలర్లు వసూలు కాగా, యూకే (49 మిలియన్ డాలర్లు), మెక్సికో (38.3 మిలియన్ల డాలర్లు), భారత్ (31.8 మిలియన్ డాలర్లు) వంటి దేశాల్లోనూ అద్భుతమైన వసూళ్లు సాధించింది. డెస్టిన్ డేనియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సుమారు 225 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,100 కోట్లు) భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. అయితే, విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం నిర్మాణ వ్యయాన్ని మించి భారీ లాభాల బాట పట్టింది. సానుకూల సమీక్షలు, బలమైన అడ్వాన్స్ బుకింగ్స్ ఈ సినిమా ఘన విజయానికి దోహదపడ్డాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విజయంతో స్పైడర్ మ్యాన్ ఫ్రాంచైజీ మొత్తం వసూళ్లు 10 బిలియన్ డాలర్ల మార్కుకు మరింత చేరువయ్యాయి.



# నవ్వించడానికి వస్తున్న 'దొంగ నా కొడుకు'
# మైత్రీ మూవీ మేకర్స్ కొత్త చిత్రం

టాలీవుడ్‌లో భారీ బడ్జెట్ చిత్రాలు, స్టార్ హీరోల సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, ఇప్పుడు ఓ వినూత్నమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కొత్త నటీనటులు, సాంకేతిక నిపుణులతో 'దొంగ నా కొడుకు' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఓ సినిమాను అధికారికంగా ప్రకటించింది. రాబరీ క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'Beware #DongaNaaKoduku is here to steal a few laughs' (జాగ్రత్త, దొంగ నా కొడుకు కొన్ని నవ్వులను దొంగిలించడానికి వస్తున్నాడు) అనే క్యాప్షన్‌తో ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఈ సినిమాలో మౌళి కథానాయకుడిగా నటిస్తుండగా, సుస్మిత శెట్టి హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. శ్రీను కంబాల ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. "చవీశీబశ్రీఱ=శీఎంవీవ్‌ష్త్రతీఱ" (మైత్రీని దోచుకున్న మౌళి) అనే హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన ప్రచారం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. భారీ చిత్రాల నిర్మాణంలో ముందుండే నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్ యెర్నేని, చెర్రీ కూడా నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నారు. ఈ చిత్రానికి సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తుండగా, సూర్య బాలాజీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. శ్రీధర్ సోంపల్లి ఎడిటర్‌గా, నాగేంద్ర గువ్వల ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ ఆడియో సంస్థ థింక్ మ్యూజిక్ ఈ సినిమా ఆడియో హక్కులను సొంతం చేసుకోగా, ప్రత్యాంగిర సినిమాస్ ఓవర్సీస్ హక్కులను దక్కించుకుంది. అంతేకాకుండా, దిగ్గజ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రానికి పోస్ట్ థియేట్రికల్ పార్ట్‌నర్‌గా ఉండటం విశేషం. విభిన్నమైన టైటిల్,




ఆకట్టుకునే జానర్‌తో వస్తున్న 'దొంగ నా కొడుకు', మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద బ్యానర్ అండతో ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని అందిస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## శూర్పణఖ పాత్రను ఎందుకు అంగీకరించారు? రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర సమాధానం



నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'లో శూర్పణఖ పాత్రలో నటిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ తన పాత్ర ఎంపికపై స్పందించింది. సాధారణంగా ఒకే సంఘటనతో శూర్పణఖను గుర్తు చేసుకుం టారని, కానీ ఆమె పాత్రలో అంతకంటే ఎక్కువ లోతు ఉందని చెప్పింది. అలాంటి సంక్లిష్ట పాత్రలు నటిగా తనకు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తాయని వెల్లడిం చింది. ఇటీవల రకుల్‌కు ఓ అభిమాని బహిరంగ లేఖ రాశారు. శూర్పణఖ పాత్రను అంగీకరించి నందుకు ఆమెను అభినందించింది. రామా యణంలో ఈ పాత్రను చాలామంది ఒక సంఘటనతోనే గుర్తు పెట్టుకు న్నా, కథ గమనాన్ని మలుపు తిప్పిన కీలక పాత్రల్లో శూర్పణఖ ఒకరని పేర్కొంది. ఇలాంటి పాత్రను పోషించేందుకు ప్రేరణ ఏంటని ప్రశ్నించింది. ఆ లేఖకు రకుల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించింది. శూర్పణఖ పాత్రలోని సంక్లిష్టతే తనను ఎక్కువగా ఆకర్షించిందని చెప్పింది. చరిత్ర ఆమెను ఒక సందర్భంతో మాత్రమే గుర్తుంచుకుందని, కానీ ఆమె కథలో ఇంకా ఎన్నో కోణాలు ఉన్నాయని పేర్కొంది. ప్రేక్షకుల అభిప్రాయాలను సవాలు చేసే పాత్రల్లో నటించడం తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రకుల్ తెలిపింది. 'రామాయణ' విడుదలైన తర్వాత ప్రేక్షకులు శూర్పణఖ పాత్రను కొత్త కోణంలో అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేసింది. నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ సంస్థలు, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తున్నాయి. 'రామాయణ: పార్ట్--1' వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449